విద్యార్థుల భవిష్యత్‌కు విద్యానిధి

• ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

కలెక్టర్‌కు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 28: విద్యార్థుల భవిష్యత్‌కు మహబూబ్‌నగర్ విద్యానిధి అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే తన వేతనం విద్యానిధికి రూ.లక్ష విరాళంగా శుక్రవారం కలెక్టర్ విజయేందిరబోయికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే పిల్లలకు ఈ నిధి ఉపయోగపడుతుందన్నారు. వ్యాపారవేత్తలు, విద్యావంతులు, ఉద్యోగులు విరివిగా విరాళాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింహారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, సీజే.బెనహర్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో కేఫ్‌టేరియా, పెట్రోల్‌బంకు నిర్వహణకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ విజయేందిరబోయి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్ర బోస్ కూడళి, ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌజ్ వద్ద పరిశీలన చేశారు. పెట్రోల్ బంకు ఏర్పాటుకు జనరల్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న వెటర్నరీ దవాఖానలో స్థల పరిశీలన చేశారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, నగర పాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి

ఉపాధ్యాయుని సన్మానిస్తున్న నాయకులు

కోస్గి: ప్రతి ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి అని.. ఉపాధ్యాయుడిగా విధుల్లో చేరిన తర్వాత పదవికి మాత్రమే విరమణ చేస్తారని విద్యకు కాదని ఎంఈవో శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం కోస్గి మండలంలోని ముశ్రీఫా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు హన్మంతు గౌడ్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం మాజీ ఎంపీటీసీ పోషప్ప, మోహన్‌గౌడ్‌తోపాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించి హన్మంత్‌గౌడ్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, గ్రామంలోని ముఖ్య నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Gangemoni Anjaneyulu S/o Gangemoni Ramulu, aged 31 years, Occ: Business, R/o H.No.1-25, Kothageri, Baswaipally Village, Devarkadra Mandal, Mahabubnagar Dist.,. **Applicant / Borrower / Property holder**, నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ -1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టికొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house No.6-6, with open-place extent 180.55 Sq.yards, tin roof plinth area 100 Sq.fts., situated within the limits of Baswaipally Village, Devarkadra Mandal, Mahabubnagar Mandal & Dist., **Boundedby: East:** House of Kurva Mallaiah, **West:** House of Vadla Chandraiah, **North:** House of Sakali Balappa, **South:** Road

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Shama Amreen D/o Hashmath Ullah Khan, age 35 years, Occ: Business, R/o H.No.7-99, Kodangal, Vikarabad Dist., **Applicant / Borrower/ Property holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY
The Residential House Bearing No.7-99 admeasuring 263.39 Sq.Yrds situated at Kodangal Mandal, Vikarabad Dist., **which is bounded as under: East:** Qamar Sulthan Common wall, **West:** House of Habeebunnisa Begum, **North:** Qamar Sulthan Common wall, **South:** GP.Road.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Madduru Narsimulu S/o Madduru Ramulu, aged 32 years, Occ: Pvt. Employee, R/o H.No.2-73, Dokur Village, Devarkadra Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower / Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ -1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టికొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house No.2-94, extent 72.77 Sq.yards, Mangalore tile plinth area 358.58 Sq.fts., situated within the limits of Dokur Village, Devarkadra Mandal, Mahabub nagar Dist., **Boundedby: East:** Road, **West:** House of Madduru Anjaneyulu, **North:** Road, **South:** House of others.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Miryala Ramesh S/o M. Ramanjaneyulu, aged 48 years, Occ: Business, R/o H.No.1-3-82, Rajendranagar, Mahabubnagar. **Applicant / Borrower / Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ -1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టికొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house open plot part of plot extent 188 Sq.yards, ward No.15, block No.2 in Sy.No.661, situated within the limits of Banda meedipally Village, Mahabubnagar Mandal & Dist., **Boundedby: East:** House of Chennappa, **West:** 30 ft. Road, **North:** Part of open plot remaining part, **South:** House of Manemma.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

మాజీ సర్పంచుల పోస్టుకార్డు ఉద్యమం

• పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీఎంకు ఉత్తరాలు
• ప్రజాప్రభుత్వం నిర్లక్ష్యంపై ఆవేదన

జడ్చర్ల పోస్టాఫీసు వద్ద పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభిస్తున్న మాజీ సర్పంచులు

భూత్పూర్‌లో పోస్ట్ కార్డుతో నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ సర్పంచులు

జడ్చర్లటౌన్, మార్చి 28: గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ చెల్లించాలని కోరుతూ మాజీ సర్పంచులు పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. జడ్చర్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీసర్పంచులు శుక్రవారం జడ్చర్ల పోస్టాఫీసు నుంచి ముఖ్యమంత్రికి ఉత్తరాలను పంపించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్ మాట్లాడారు. గ్రామాల్లో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించాలని కోరుతూ 16 నెలలుగా మాజీ సర్పంచులు పోరాడుతున్నారన్నారు. బిల్లులు రాక మాజీ సర్పంచులు ఆవేదనతో నిరసనలు, ఉద్యమాలు చేస్తున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వహిస్తోందన్నారు. శాంతియుతంగా పోరాటం చేస్తున్న మాజీ సర్పంచులను పోలీసులతో అరెస్టులు చేయించి ఉద్యమాన్ని అణివేసేందుకు యత్నిస్తున్నారన్నారు. మాజీ సర్పంచుల ఆవేదనను నేరుగా ముఖ్యమంత్రికి తెలియజేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి మాజీ సర్పంచులు పోస్టాఫీసుల నుంచి ముఖ్యమంత్రికి పోస్టుకార్డులు పంపించాలని పిలుపునిచ్చారు. పోస్టుకార్డు ఉద్యమంతోనైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జడ్చర్ల మండల కమిటీ నాయకులు రామకృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, రవీందర్‌రెడ్డి, శంషీర్, ప్రకాశ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, మార్చి 28: మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి వైఖరికి నిరసనగా పోస్ట్ కార్డులు పంపి నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ.. సర్పంచులు గ్రామాల అభివృద్ధికి ఎంతో కష్టపడ్డారని తెలిపారు. డబ్బులు లేకపోతే అప్పు తెచ్చి గ్రామాల అభివృద్ధికి కృషి చేశారని.. ప్రభుత్వం మారితే అభివృద్ధి చేసిన బిల్లులను నిలిపివేయడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆంజనేయులు, శేఖర్, యాదయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓపెన్‌స్కూల్ పరీక్షలు

• అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 28: ఓపెన్‌స్కూల్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి అధికారుల సమన్వయ కమిటీ సమావేశం, ఉమ్మడి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఏప్రిల్ 20నుంచి 26 వరకు నిర్వహించే పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలు, విద్యార్థులు, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, పర్యవేక్షక అధికారులు, ఇన్విజిలేటర్లు తదితర అంశాలపై సమీక్షించారు. పరీక్షా కేంద్రాల లోపలికి సెల్‌ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, పరికరాలు ఎవరికీ అనుమతి లేదన్నారు. సెంటర్ల వద్ద బీఎన్‌ఎస్ 163 సెక్షన్ అమలు చేయాలన్నారు. ఓపెన్‌స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. సమావేశంలో మహబూబ్‌నగర్ డీఈవో ప్రవీణ్‌కుమార్, ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ శివయ్య, అధికారులు పాల్గొన్నారు.

ఏఐ కేంద్రాలతో ప్రయోజనం

• ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



ఏబీసీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

బాలానగర్, మార్చి 28: పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న ఏఐ కేంద్రాలతో చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏఐ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంఈవో శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏబీసీ సెంటర్ ప్రారంభం

జడ్చర్లటౌన్, మార్చి28: మున్సిపాలిటీలోని 9వ వార్డులో ఏర్పాటు చేసిన ఏబీసీ సెంటర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన యనిమల్ బర్త్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం రంజాన్ ఉపవాసదీక్షల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున జడ్చర్లలోని చంద్రాగార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని ముస్లింలకు పండ్లు తినిపించి ఉపవాసదీక్షను విరమింపజేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, తాసీల్దార్ నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

ముస్లింలకు మాజీ ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు



మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని సన్మానిస్తున్న ముస్లింలు

మహ్మదాబాద్, మార్చి 28: రంజాన్ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పరిగి బృందావన్ గార్డెన్‌లో నియోజకవర్గంలోని ముస్లింలకు శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఉమ్మడి గండీడ్, మహ్మదాబాద్ మండలాల ముస్లింలు విందుకు హాజరయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేతోపాటు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు అనిల్‌రెడ్డిని ముస్లింలు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు గఫార్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు మక్బూల్, మైనారిటీ నాయకులు సాబేర్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి విరమణ సహజం

నారాయణపేట టౌన్, మార్చి 28: ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని, ఉద్యోగపరంగా ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో జెడ్పీ డిప్యూటీ సీఈవో జ్యోతి పదవీ విరమణ కార్యక్రమానికి కలెక్టర్‌తోపాటు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం శాలువాతో సన్మానించారు.

నష్టపరిహారం అందేలా చర్యలు

ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో షెడ్యూల్ కులాల తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. డీఎస్పీ లింగయ్య మాట్లాడుతూ జిల్లాలో 2023లో 31, 2024లో 34, 2025లో ఇప్పటి వరకు 7 ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వనజ, ఏవో జయసుధ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఖలీల్, డీడబ్ల్యూవో జయ, డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పీయూలో ముగిసిన రాష్ట్రస్థాయి వర్క్‌షాప్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 28: తెలియని విషయాలను తెలుసుకునేందుకు శోధించడం, సమస్యలను పరిష్కరించే, వాస్తవాలను వ్యవస్థీకృత మార్గంలో కనుగొనే ప్రక్రియ పరిశోధన అని వక్తలు పేర్కొన్నారు. పాలమూరు యూనివర్సిటీలో బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో 'వర్క్‌షాప్ ఆన్ రీసెర్చ్ మెథడాలజీ అండ్ ప్రాజెక్టు వర్క్ గైడెన్స్' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కార్యశాల శుక్రవారం ముగిసింది. ఈ వర్క్‌షాప్‌కు చివరి రోజు ముఖ్య, విశిష్ట అతిథులుగా ఉస్మానియా ఫార్మర్ డీన్ ప్రొఫెసర్ ఆర్.నాగేశ్వర్‌రావు, ఓయూహెచ్ ప్లేస్‌మెంట్ చైర్మన్ ప్రొఫెసర్ చేతన్ శ్రీవాత్సవ్, ఐపీఈ ఫార్మర్ డీన్ ప్రొఫెసర్ ఎంఎల్.సాయికుమార్, పీయూ ఫార్మర్ డీఎన్ వి.అప్పారావు, అసోసియేట్ ప్రొఫెసర్ ఐపీఈ సర్టిఫైడ్ ట్రైనర్ డా.షాహీన్‌ఫర్జానా హాజరై మాట్లాడారు. కార్యశాలలో పీయూ పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య, ఇంగ్లిష్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ మాళవి, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి, అర్జున్‌కుమార్ ఉన్నారు.

స్థలం ఖరీదు రూ. లక్షలు.. కట్టమంటున్నది కోటి..!

నారాయణ పేట, మార్చి 28 : అనుమతులు లేని లేఅవుట్లలో ప్లాట్లను కొనుగోలు చేసిన కొనుగోలుదారులారా మీ ప్లాట్లను రెగ్యులర్ చేసుకునేందుకు ఇదే బంగారు అవకాశమని ప్రభుత్వం చెప్పిన మాటలకు విని పలువురు భూ యజమానులు తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలో ఓ ఇద్దరు ఫ్లాట్ల యజమానులు రెగ్యులరైజ్ చేసుకునేందుకు ముందుకు రాగా వారికి ఒక్కొక్కరికి ఏకంగా రూ. 1,16,88,600 రూపాయల్లో 25 శాతం రిబేటు డబ్బులు రూ.29,23,111 పోను మిగితా రూ.87,68, 334 కట్టి రెగ్యులరైజ్ చేసుకోవాలని ఆన్లైన్లో ఇంటిమేషన్ ఉత్తర్వులు ఉండడంతో ఆ ఫ్లాట్ల యజమానులు ఒక్కసారిగా కంగుతిన్న పరిస్థితి నారాయణపేట జిల్లాలో వెలుగు చూసింది. నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన తిప్పన్న, విశ్వనాథ్ అనే బావమరుదులు నారాయణపేట జిల్లా కేంద్రం సమీపంలోని ఉట్కూరు మండలం వల్లంపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 83/అ, 83/అఆలలో 120 గజాల స్థలాలతో కూడిన రెండు ప్లాట్లను కొనుగోలు చేశారు. ఇందుకు సంబంధించి అక్టోబర్ 8, 2020లో అప్పటి బీఆర్ ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎల్‌ఆర్‌ఎస్ పథకంలో రెగ్యులరైజ్ చేసుకునేందుకు ఇరువురు ప్లాట్లకు సంబంధించి రూ. వెయ్యి చొప్పున డీడీ చెల్లించారు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ పథకాన్ని తీసుకురావడంతో మిగతా డబ్బులు చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా తిప్పన్న తన 120 గజాల ప్లాటుకు సంబంధించి మిగతా డబ్బులను చెల్లించేందుకు ఆన్లైన్లో వివరాలు సేకరించగా మొత్తం 3846 రూపాయలు చెల్లించాలని అందులో ఇదివరకే చెల్లించిన వెయ్యి రూపాయలు, అదేవిధంగా ప్రభుత్వం కల్పించిన 25% రిబేట్ ప్రకారం 961 రూపాయలు తగ్గించగా మిగతా 1885 రూపాయలను చెల్లించాలని రావడంతో అట్టి డబ్బులను గురువారం చెల్లించారు. తన బావమరిదైనా విశ్వనాథ్ ప్లాటుకు చెందిన ఎల్‌ఆర్‌ఎస్ డబ్బులను కట్టేందుకు ఆన్లైన్‌లో చెక్ చేయగా ఆయన ఫ్లాట్ కు సంబంధించి రూ. 1,16,88,600 లో 25% రాయితీ పోగా మిగతా రూ.87,68, 334 కట్టాలని ఉండడంతో ఆశ్చర్యానికి గురయ్యాడు. అయితే తిమ్మప్పకు సంబంధించిన ప్లాట్‌ను సైతం మరో సారి ఆన్‌లైన్‌లో చెక్ చేయగా రూ. 1,16,88,600 లో 25% రాయితీ పోగా మిగతా రూ.87,68, 334 కట్టాలని చూపించడంతో వారు ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా పొరపాటు జరిగి ఉండవచ్చని చెప్పారు. 120 గజాల స్థలానికి ప్రభుత్వ రేటు ప్రకారమైన మార్కెట్ రేట్ ప్రకారమైన రూ. లక్షల్లో ఉంటే ఎల్‌ఆర్‌ఎస్ కట్టేందుకు రూ.కోటి అని రావడం ఇదెక్కడి విచిత్రమని బాధితులు వాపోతున్నారు. జానెడు జాగకు బారడు మోపాడు అన్నట్లుగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జరిగిన పొరపాటును అధికారులు సవరించి వాస్తవంగా ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు ఎంత వసూలు చేయాలో అంతే వసూలు చేసి వారికి తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు.

ప్రేమ విషయంలో సహకరిస్తున్నాడని దాడి

• ముగ్గురిపై కేసు నమోదు చేసిన పోలీసులు

దేవరకద్ర, మార్చి 28: ప్రేమ విషయంలో తమ్ముడికి సహకరిస్తున్నాడని యువతి తరపు బంధువులు మారణాయుధాలతో దాడిచేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకున్నది. భూత్పూర్ సీఐ రామకృష్ణ, దేవరకద్ర ఎస్సై నాగన్న కథనం ప్రకారం.. మండలంలోని పెద్దరాజమూర్‌కు చెందిన అరుణ్‌కుమార్‌కు రెండేండ్ల కిందట మహబుబ్‌నగర్ రూరల్ మండలం మనికొండకు చెందిన అమ్మాయితో వివాహం జరగగా, అనారోగ్యంతో ఏడాది కిందట మృతిచెందింది. దీంతో 5నెలల కిందట గూరకొండకు చెందిన మరో అమ్మాయితో ప్రేమాయణం నడుపుతూ.. ఇంటికి తీసుకొచ్చాడు. కొన్ని రోజులు బాగానే ఉన్నారు. అమ్మాయిని వేధించడంతో వేధింపులు తాళలేక తిరిగి ఆమె గూరకొండకు వెళ్లిపోయింది. మూడునెలల కిందట అదే సామాజికవర్గానికి చెందిన మరో అమ్మాయిని ప్రేమ పేరుతో తీసుకెళ్లాడు. యువతి తల్లిదండ్రులు వారిని వెతికి పదిరోజుల కిందట గ్రామానికి తీసుకొచ్చి పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టారు. యువకుడికి అంతకుముందే వివాహం కావడంతో యువతీ తరపు వాళ్లు పెళ్లికి ఒప్పుకోలేదు. దీంతో చేసిన తప్పునకు యువతీ కుటుంబానికి జరిమానా చెల్లించాలని గ్రామపెద్దలు సూచించారు. అయినప్పటికీ వారిలో మార్పు కనిపించకపోవడంతో శుక్రవారం యువతి బాబాయి మాధవులు, తండ్రి మైబు, తాత ఆంజనేయులు యువకుడి ఇంటికెళ్లి అక్కడున్న యువకుడి అన్న రవికుమార్‌పై మారణాయుధాలతో దాడిచేయడంతో త్రీవ గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో పోలీసులు గ్రామానికి చేరుకొని పరిశీలించి బాధితుడి భార్య భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

పెద్దరాజమూర్‌లో రవికుమార్ మాదిగను అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణకులాల వ్యక్తులు చేసిన దాడిని కఠినంగా శిక్షించాలని దక్షణ తెలంగాణ ఎమార్పీఎస్ అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్, ఎమ్మార్పీస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దొబ్బలి ఆంజనేయులు, జంబులయ్య డిమాండ్ చేశారు. దాడి చేయడంతో జిల్లా దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుట్రపూరితంగానే దాడి చేశారని, దాడి చేసిన వారిని కఠిన శిక్షించాలని ఎస్పీని కలిసి వివరించినట్లు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

హన్వాడ, మార్చి 28: మండలంలోని గొండ్యాలకు చెందిన బోయిని బాలకిష్టయ్య(65) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాలకిష్టయ్యకు కిడ్నీలో రాళ్లు ఉండగా.. కడుపునొప్పి అధికమై బాధను భరించలేక ఈనెల 21వ తేదీన గ్రామ శివారులో పురుగుల మందు తాగి కింద పడ్డాడు. గమనించిన పలువురు గ్రామస్తులు ప్రభుత్వం దవాఖానకు తరలిచ్చారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు.

నీటి సంపులో పడి మహిళ మృతి

జడ్చర్లటౌన్, మార్చి28 : పట్టణంలోని రంగారావు తోట సమీపంలోని ఓ ఇంట్లో ఉన్న నీటిసంపులో పడి పూజ(34) మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు స్థానిక రంగారావుతోట సమీపంలో ఓ ఇంట్లో పూజ నివాసముంటున్నది. గురువారం రాత్రి నుంచి పూజ ఫోన్ ఎత్తకపోవడంతో శుక్రవారం ఆమె తల్లి ఇంటికొచ్చి పరిశీలించగా, ఇంటి ఆవరణలోని నీటి సంపులో మృతదేహం పడి ఉండటాన్ని గుర్తించింది. ఈ విషయాన్ని తెలుసుకున్న జడ్చర్ల ఎస్సై మల్లేశ్ అక్కడికి చేరుకొని అగ్నిమాపకశాఖ సిబ్బందిని పిలిపించి నీటి సంపులో నుంచి మృతదేహాన్ని బయటకి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జడ్చర్ల మార్చురీకి తరలించారు. ఇంట్లో ఒంటరిగా నివాసముంటున్న సదరు మహిళ నీటి సంపులో పడి మృతిచెందడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదవశాత్తు నీటి సంపులో పడిందా..లేక ఎవరైనా చంపి నీటి సంపులో పడేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వక్ఫ్ బిల్లు సవరణను వ్యతిరేకిస్తూ ముస్లింల నిరసన

జడ్చర్లటౌన్, మార్చి28: కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. జడ్చర్లలోని అన్ని మసీదుల వద్ద శుక్రవారం ప్రత్యేకప్రార్థనల అనంతరం ముస్లింలు నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం నాయకులు మాట్లాడారు. దేశ బహుళ మత సమాజ సామరస్యాన్ని దెబ్బతీసేందుకు బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు తీసుకొచ్చిందన్నారు. వక్ఫ్‌సవరణ బిల్లు పూర్తిగా లోపభుయిష్టంగా ఉందన్నారు. మైనార్టీ వర్గాలను అన్ని విధాల నష్టపరిచేందుకు ఈ బిల్లును ప్రవేశపెడుతున్నారని, దీన్ని మైనార్టీలందరూ ఏకమై వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్ మండలంలో..

మాగనూరు మార్చ్ 28: మగనూర్, నేరడగంలో ముస్లిం మైనారిటీ సంఘాలు శాంతియుత, ర్యాలీ, నిరసన తెలిపారు. కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు ఖలీల్ అహ్మద్, మొల్ల మైబు, జమీల్ అహ్మద్, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

జడ్చర్లలో నిరసన తెలిపిన ముస్లింలు

నేరడగంలో నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లింలు

డిజిటల్ మార్కెటింగ్‌పై అవగాహన పెంచుకోవాలి

నారాయణపేట టౌన్, మార్చి 28: చేనేత కార్మికులు డిజిటల్ మార్కెటింగ్‌పై అవగాహన పెంచుకోవాలని చేనేత జౌళి శాఖ జేడీ ఇందుమతి, ఆర్‌డీడీ పద్మ సూచించారు. శుక్రవారం పట్టణంలోని కలెక్టరేట్‌లో హైదరాబాద్ చేనేత జౌళి శాఖ అధికారి దీప్తి బృందం సభ్యులు డిజిటల్ మార్కెటింగ్‌పై చేనేత కార్మికులు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, మాస్టర్ వీవర్స్‌కు అవగాహన సదస్సు నిర్వహించారు. తయారు చేసిన ఉత్పత్తులను డిజిటల్ మార్కెటింగ్ ఎలా చేయాలో తెలియజేశారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ రతన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

నవాబ్‌పేట, మార్చి 28 : నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్‌ను మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్సై విక్రమ్‌కు సూచించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు.

నర్సింగ్ విద్యార్థి ఆత్మహత్య



మణిదీప్(ఫైల్)

బాలానగర్, మార్చి 28: హైదరాబాద్‌లో నర్సింగ్ కోర్సు చేస్తున్న ఓ విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం బాలానగర్‌లో వెలుగుచూసింది. ఎస్సై లెనిన్ కథనం ప్రకారం.. బాలానగర్‌కు చెందిన చరమోని శివరాజ్ కుమారుడు మణిదీప్(18) హైదరాబాద్‌లో నర్సింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. గురువారం ఉదయం కళాశాలకు వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చాడు. రాత్రి 8:30 గంటల ప్రాంతంలో భోజనం చేసి తన గదిలో పడుకున్నాడు. ఉదయం 6:30 గంటలకు తల్లి పూజిత తలుపులు తట్టగా.. తెరుచుకోలేదు. బలవంతంగా తలుపులు తీసిన తల్లిదండ్రులకు ఫ్యాన్‌కు వేళాడుతున్న కుమారుడి మృతదేహం చూసి బోరుమని విలపించారు. తండ్రి శివరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రాథమిక దర్యాప్తు నిర్వహించారు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖానలో శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

మూసాపేట(అడ్డాకుల), మార్చి 28 : ముందువెళ్తున్న ట్రక్కు డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో వెనక నుంచి వచ్చిన కారు ఢీకొన్న ఘటనలో ఐదుగురికి గాయాలయ్యాయి. అడ్డాకుల ఎస్సై శ్రీనివాసులు కథనం మేరకు ఏపీలోని అనంతపూర్‌కు చెందిన తులసి వర్ధన్‌రెడ్డి, ఆయన భావ మల్లికార్జునరెడ్డి, అతని భార్య, ఇద్దరూ పిల్లలతో కలిసి శుక్రవారం హైదరాబాద్ నుంచి కారులో అనంతపూర్‌కు బయలుదేరారు. మార్గమధ్యలో అడ్డాకుల మండలంలోని స్నేహ పరిశ్రమ వద్ద ముందు వెళ్తున్న ట్రక్కును ఢీ కొట్టింది. కారులో ఉన్నవారికి గాయాలయ్యాయి. ట్రక్కు డ్రైవర్ సంతోష్ మిశ్రాపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పాలమూరు జిల్లా కవులకు నిలయం

• ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



కవులకు పురస్కారాలను అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

పాలమూరు, మార్చి 28: పాలమూరు జిల్లాలో అనేకమంది కవులు ఉండడం అదృష్టమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. లుంబిని పాఠశాల మా ఆకృతి హైస్కూల్, పాలమూరు సాహితి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని లుంబిని స్కూల్‌లో నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ప్రముఖ కవులు మహ్మద్‌ఖాజామైనోద్దీన్, డా.చిక్కా హరీశ్‌కు ఉగాది పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో రఘు, లింగప్ప, గోపాల్‌రెడ్డి, భీంపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

డీలర్లు నిబంధనలు పాటించాలి

దేవరకద్ర, మార్చి 28: మండలంలోని అన్ని గ్రామాల్లో రేషన్ డీలర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని తాసీల్దార్ కృష్ణయ్య సూచించారు. శుక్రవారం తాసీల్దార్ కార్యాలయంలో మండలంలోని అన్నిగ్రామాల డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏప్రిల్ నుంచి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, డీలర్ల వద్ద దొడ్డు బియ్యం ఉంటే పంపిణీ చేయరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో డీటీ దీపిక, ఆర్‌ఐ శరత్, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మరికల్, మార్చి 28: భూగర్భజలాలు అడుగంటి పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్‌ఎస్ మండల నాయకుడు కృష్ణారెడ్డి, విష్ణుకాంత్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలో అనేక గ్రామాల్లో భూగర్భజలాలు తగ్గడంతో చేతికొచ్చిన పంటలు పూర్తిగా ఎండిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ|| 530 Sft. 18–28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

CHANGE OF NAME
★I, MOHAMMED NASEERUDDIN (Old), S/o. Mohammed Khaja Minuddin, R/o. 2-47, Vattem Post, Bijinapally, Dist: Nagarkurnool, TS-509 203. Changed My Name as MOHAMMAD NASEERODDIN.
NT-330925

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748